# దేవుడా! నీకు నీతి లేదు!

ఎ.యం. అయోధ్యారెడ్డి



ఆకాశం ఏంతా ఉక్కుగా —

పేదవాడి బతుకు మీదికి కష్టాలు కమ్ముకొచ్చినట్టు.

ఉరిమి ఉరిమి పిడుగుపడి కుదుపుకుంటోంది. ఉన్నవాడి బలం లాంటి ఆ గాలికి లేనివాడి ధైర్యం లాంటి చెట్లు విపరీతంగా కొట్టుకొని పోతుంది.

చిటపట చినుకులు మొదలయ్యాయి. చూస్తుండగానే వర్షం పెద్దదైంది.

అప్పుడే గంజినీళ్ళు తాగి, కుంటుతూ గుడిసె బయటకు వచ్చిన రాజయ్య ... ఆ వాతావరణానికి ఉలిక్కిపడి వర్షాన్ని తిట్టుకున్నాడు.

"ఎదవ ... ఎదవవర్షం! గిట్లాగాళ్ళు ముచ్చెత్తుకొనే అదునుట్టం గూడు లేదు. బొక్కటే పూటవే గుడు పైలెంటి వరిగొట్టు వాన! ఇంకగిట్లాగాళ్ళ కొడుకులాగాక మూలకివోడు. ఎట్లాగోతది ...? గిరిత వాన!"

చలిలో కన్నీళ్ళ గుడిసె మూలన నొక్కాసింటి, గుమ్మం ముందు చతికిలబడ్డాడు.

గుడిసె లోపల —

కొడుకు అప్పిగాడు, మనవరాలు ముక్క కూర్చొని గంజి తాగుతున్నారు.

రాజయ్య దీక్షగా బయటకు చూస్తున్నాడు.

బయట వాకిట్లో వర్షపు నీళ్ళు పాముల్లా మెలికలు తిరుగుతూ ప్రవహిస్తున్నాయి.

'టప్'న శబ్దం చేస్తూ తలమీద పడింది ఓ నీటి చుక్క. దాని వెంబడే ఆగకుండా కారటం ప్రారంభించాయి.

రాజయ్య ఉలిక్కిపడి, కొలవెం మూలకి జరిగి ముడుచుకు కూర్చున్నాడు.

అతను తిరిగి లోపలకు చూశాడు. గుడిసె చాలా మూలలా కారుతోంది. కారుతున్న చోట అంతక్రితం తాము గంజి తాగిన సత్తు గిన్నెల్ని ఉంచి, గుడిసె లోకి నీళ్ళు రాకుండా విఫల ప్రయత్నం చేస్తుంది అప్పిమి.

ఆ ప్రయత్నం ఫలించదని రాజయ్యకి తెలుసు. గుడిసె మీద గడ్డి కప్పక మూడేళ్ళవుతోంది. కప్పుదామంటే గడ్డి లేదు.

తను కుంటోడు. తనకు పనులు సరిగా చేత కాదు — ఇంక గుడిసేం కప్పగలడు?

అతను చూపులు మరల్చి, బయట వర్షంలోకి చూడసాగాడు.

వానకి తడిసి ఒక్క మనిషి కూడా బయట తిరగటం లేదు. రాజయ్య కళ్ళకి దూరంగా వర్షపు ముసుగులో కప్పబడిపోయిన పెద్ద పెద్ద గుట్టలు కన్పించాయి.

గుట్టలమీద కురిసిన నీళ్ళు జలపాతాలమాదిరిగా కిందకు ఉరుకుతున్నాయి.

చూపుల్ని కొలవెం దగ్గరకు లాక్కున్నాడతను.

అన్ని పంట పొలాలు — నీళ్ళతో నిండిపోయి, దేని కదే ఒక పెద్ద చెరువులా కన్పడుతున్నాయి. కొన్నిచోట్ల కట్టల్ని పొర్లుకొని ఉరుకుతున్నాయి నీళ్ళు.

పొలాలకి ఆనుకొనే పూరి గుడిసెలు—వర్షానికి తాళలేక ముడుచుకు పోయినట్టుగా.

గుడిసెల చూరుల్లోంచి కారుతున్న నీళ్ళు, అసలు గుడిసెలే మౌనంగా రోదిస్తున్నట్టుగా ఉన్నాయి.

దృష్టిని తిరిగి కొలవెం దగ్గరకు లాక్కున్నాడు

రాజయ్య.

తన గుడిసెకు ఎదురుగా పదడుగుల దూరంలో జామ చెట్టూ, దాని పక్కనే ఎత్తుగా రోడ్డుపక్కకి మళ్ళే నిలబడిన తాటిచెట్టూ కన్పించాయి.

వర్షానికి పూర్తిగా తడిసిన జామచెట్టు, బేలగా ముసలమ్మలా వణికిపోతోంది. ఈదురుగాలి వీచి నప్పుడల్లా ఆకుల్ని చప్పుడు చేస్తూ తాటిచెట్టు వికటంగా నవ్వుతుంది.

ఉన్నట్టుండి రాజయ్య చూపులు జామచెట్టు మొదట్లో ఉన్న వస్తువు పైన పడ్డాయి.

ఉలిక్కిపడ్డాడు దాన్ని చూడగానే. ఎవరో ఆజన్మ శత్రువును చూసినట్టుగా అసహ్యంగా తల తిప్పుకొని, పళ్ళు బిగబట్టి ... వూపిరి భారంగా వదిలాడు.

ఆ వస్తువు తాలూకు ఆకారం ఒక రిక్షా. కాని ఇప్పుడది రిక్షా అనేలా లేదు. ఒకప్పుడది రిక్షానే అని చెప్పినా ఎవరూ నమ్మేలా లేదది. గానుగలోంచి బయట కొచ్చిన ... చెరకు పిప్పిలా ఉందది. సామా నంతా ఎక్కడి కక్కడ విరిగిపోవటమే కాకుండా అణిగి ఒక ముద్దలా తయారైంది.

ఆ ముద్ద నిజానికి ఒక మామూలు పాత రిక్షా కూడా కాదు. సరికొత్త రిక్షా. ఆ రిక్షా తాలూకు యజమానే రాజయ్య. తన కుటుంబాని కో పెద్ద ఆసరాగా నిలుస్తుందనీ, తమను కష్టాల నుంచి ఒడ్డుకి చేరుస్తుందని గంపెడు ఆశతో అత నా రిక్షాను కొన్నాడు.

కానీ? ...

రాజయ్య హృదయం వేదనతో బరువెక్కింది. గతం సంఘటనలు చుడుతూ అతని మనసును కమ్మేయ సాగింది.

* * * *

రాజయ్య మొదట్లో మామూలుగా అద్దె రిక్షా తొక్కుతూ పొట్ట పోషించుకునే వాడు. పొద్దున్న మొదలు పెట్టి ... రాత్రి పొద్దుపోయే దాకా ఒళ్ళు హూనం చేసుకొని రిక్షా తొక్కితే — రిక్షా ఓనర్‌కి కిరాయి పోను అతనికి మిగిలేది చాలా తక్కువ.

ఇలాంటి పరిస్థితుల్లోనే అతనికో ఆలోచన వచ్చింది. తనే స్వంతంగా ఒక రిక్షా కొనుక్కుంటే ఎలా ఉంటుంది ... అని!

రోజులు గడుస్తున్న కొద్దీ రాజయ్య మనసులో ఈ ఆలోచన బలపడి కోరికగా తీవ్ర రూపం దాల్చింది.

రాజయ్యకు ఒక్కడే కొడుకు. అతని పేరు బాలయ్య. బాలయ్యకు పెళ్ళయింది. భార్య లచ్చిమి. వాళ్ళకు చుక్కి అనే ఎనిమిదేళ్ళ కూతురుకూడా ఉంది.

రాజయ్య కొడుకూ, కోడలూ ఒక ఫ్యాక్టరీలో కూలికి వెళతారు. గుడిసెలో ఎప్పుడూ ఉండేది రాజయ్య భార్య రంగి ఒక్కతే. పక్షవాతంతో లేవలేని మనిషి ఆమె.

రాజయ్య ఒక రోజు తన మనసులోని కోరిక కొడుకు ముందు బయట పెట్టాడు.

"మనమే సొంతంగా ఒక రిక్షా గొనుక్కుంటే బాగుంటుందిరా" అన్నాడు.

విని ఆశ్చర్యంగా తండ్రి కేసి చూశాడు బాలయ్య.

"గన్ని పైసలు మన కాడ యాడున్నయే అయ్యా" అన్నాడు.

"లేకపోతే కూడబెడదాం. ఒరే' బాలిగా! నువ్వు కొంచెం సుస్తురం పట్టేత్తన్నం గద, కోడలు, నువ్వు, నేను. గా మాత్రం పైసలు జమ సెయ్యలేం రా?" అన్నాడు రాజయ్య ఆశగా కొడుకు కేసి చూస్తూ.

"ఆఁ సేత్తం. ఎందుకు జెయ్యం? తప్పకుంటే అప్పులు జమ జేత్తం. నీకు సువిద్దనే దినం గడిసినా కొద్దీ. సతి లేకుంట నాతండే అయ్యా. లేకుంటే, గిది జరిగే పనేనా?" ఈసడింపుగా అన్నాడు బాలయ్య.

కొడుకు మాటలకు రాజయ్య మనసు చివుక్కుమంది. అతను నిరాశగా చూశాడు. అయినా వెనక్కి తగ్గలేదు. అతని కళ్ళ ముందు కొత్త రిక్షానే కనబడు తోంది. కొత్త రిక్షా మీద స్వతంత్రంగా సంపాదించుకోవట మంటే అతనిలో ఉత్సాహం పొంగి వస్తోంది.

కొడుకును బతిమాలాడు.

"బాలిగా! నా మాట ఇనరా. దినాం. పెయ్యిల నెత్తురు నచ్చి పోయేటట్టు రిక్షా తొక్కితే. గా రిక్షా సేటుకు పోను, మన కేం మిగులుతుంది జెప్పు? ఏదో ముందుగాలగిప్పుడు తిప్పల వడ్డా రిక్షా కొన్నంక గా తిప్పలన్నీ పోతయ్. . . నా మాటిన్నా. . ."

తండ్రి చెప్పింది బాలయ్య కెంత మాత్రం రుచించ లేదు. చివరి కేదో ఆలోచించాడు.

"ఇగో నే అయ్యా. మువ్వెన్ని జెప్పు. ఒక కొత్త రిక్షా కొనుక్కుంటడు. మన తాకత్‌కు మించిన యవ్వారం. నాకు గిది ఇష్టం లేదు. నీకు గంత ఇష్టం గుంటే. . . నీ సంపాదన మీద గొనుక్కో. రేపటి సంది నువ్ రిక్షా తొక్కి తెచ్చిన పైసల్ని కొంపల ఇయ్య కున్నా సరే — కూడ పెట్టుకో. రిక్షా గొనుక్కో. గంతేగని, మేం ఒక్క పైస గూడ ఇయ్యం"... అని నిక్కచ్చిగా చెప్పేశాడు.

రాజయ్యలో పట్టుదల ఇంకా పెరిగింది. అతను ఆ క్షణం నుంచే తన కోరికను సాధించుకోవడానికి ప్రయత్నించాడు.

ఏక దీక్షగా మూడు సంవత్సరాలు కష్టపడ్డాడు. వయసుకు మించి శ్రమించాడు.

చివరికి అతని ఆశయం నెరవేరింది.

"ఇగో మామో! నేను పనికి ఏ తప్ప. వాన కెరంత గుంజుకున్నది".

కోడలు వేసిన కేకతో గతాన్ని నెమరేస్తున్న రాజయ్య మనసు దారి మళ్ళింది.

"ఆ. ఆ పోయిరా పోయిరా. ఇంగ మేంగూడ సూ వొతం పూర్ణకు" అన్నాడు తనూ అన్య మనస్కంగానే.

ఆ తరవాత లచ్చిమి బయటకు వెళ్ళి పోవటం రాజయ్య సరిగా చూడనేలేదు. అతని మనసు మళ్ళీ వెనక్కి పయనించ సాగింది.

భారంగా ఒక నిట్టూర్పు విడిచి, గుడిసె గోడకు జారగిల బడ్డాడు.

* * * *

ఆ దినం

రాజయ్య తన కొత్త రిక్షాను పట్టణ వీధుల్లో పరుగులు తీయించా లనుకున్నాడు. ఆ నాటి నుంచి ఎవరికీ ఎలాంటి కిరాయి చెల్లించాల్సిన అవసరం లేకుండా స్వయంగా, స్వతంత్రంగా సంపాదించుకో వచ్చు కదాని సంబర పడుతున్నాడు.

ఇంకా పూర్తిగా తెల్లవా రన్నా లేదు.

పొద్దున్న ఐదు గంటలకే బయలుదేరాడు. బయలు దేరే ముందు. కుక్కి మంచంలో పడుకుని ఉన్న రాజయ్య భార్య అతన్ని పిలిచింది.

"ఇగో! . . మామా. సంబరంతోని నీకు భూమ్మీద కాళ్ళు నిలవడుతున్నట్టు లేదు. కొత్త రిక్షా మీద పూర్కనే కూసుండి పోవుడేనా?" అని మందలించింది.

రాజయ్య ఉత్సాహం కొద్దిగా చప్పబడింది. పెళ్ళాం వంక చిరాగ్గా చూశాడు. "రిక్షా మీద కూసుండక యింకేం జేస్తరట. రిక్షాను నెత్తి మీద ఎక్కించు కుంటరా?" అన్నాడు ఎగతాళిగ.

"కాదు మామా," రంగి నిదానంగా చెప్పింది. "కొత్త రిక్షా గదా. దానికి దిష్టి దియ్యాలె. ఆంజనేయులు సాములోరి గుడి ముట్టూ రిక్షాని పదక్షిన జేయించాలె. కొబ్బరికాయ గొట్టాలె. రిక్షాకి దండ లెయ్యాలె. మంచి ముడియ జూసుకొని బయలు దేరాలె. గీ పనులన్నీ జేసి పంకనే నువ్ కొత్త రిక్షా మీద కూసుండేది."

పెళ్ళాం చెప్పింది రాజయ్య కెంత మాత్రం నచ్చలేదు. కొత్త రిక్షా కోసురం గిప్పటికే శానా పైసలు ఖర్చు బెట్టిండు తను. ఇక గిప్పుడు మళ్ళా రిక్షా పేరు మీన పూజలకూ, పువ్వులకూ కొబ్బరి కాయలకూ పైసలు దండుగ పెట్టుడు మెందుకు. . .?

"ఆ! గదంతా దండుగలేయే రంగీ! రిక్షాకు గిప్పటికే శానా అయింది. దీని కోసురం రాత్రి... పగలూ నేనెంత కష్టపడింది నీకేం ఎరుక...? పొందుగ్గ మంచల పండుకోని నీతులు జెప్తవ్. ." అన్నాడు కొంచెం కోపంగా.

అయినా రంగి వూరుకోలేదు.

"ఒద్దు మామా! నా మాటిను. కొత్త రిక్షా కోసురం ఎన్ని దినాల సందో రంధి పెట్టుకున్నవ్! గా రంధి గిప్పటికి దీరింది. రిక్షా మీన సంపాదన గియ్యాళ్ళనే షురూ జేత్తున్నవ్. గిప్పటికే మన పేటల అందరి కండ్లు మన కొత్త రిక్షా మీదనే ఉన్నాయ్. గా అందరి కండ్లు మంచియేనే ఎందుకను కుంటవ్? అప్పటికంటె ముందుగాల మన ఖాదరు సాయిబు కాడికెళ్ళి రిక్షాకో తాయత్తు గట్టించు— దిష్టి పోతది."

"గిసొంటి ఉత్తుత్తి నమ్మకాల్లేయ్ ఎట్లానమ్మనా!

ఆవు

పొట్టు తిన్నా కిమ్మనకుండా
బరువు మోస్తుంది గాడిద
గడ్డి తినే ఆవు
పాలే ఇస్తుంది హాయిగ

\- ఎల్లోరా

గీ రిచ్చా మనకేం పూర్కనే రాలేదే...దిప్పి తగిలేటం దుకూ! సెవటోడ్ని సంపాయించి... పైన పైన కూడబెట్టి గీరిచ్చా కొనుక్కున్న. నువ్వేం దిగులు పడకు. గంతగా అయితే... రిచ్చా ఎక్కేటప్పుడు దేవుణ్ని దల్చుకుని ఎక్కుతాలే!''

రాజయ్య అప్పటికీ తేలిగ్గా తీసేయబోయాడు. కాని, రంగి మాత్రం పూర్కో లేదు.

''తాయితు లేకపోతే పోయిరి, కనీసం అంజ నేయసామి గోరి గుడి ముట్టున్నా రిచ్చాను దింపి, వో కొబ్బరికాయి గొట్టు మావా!'' అన్నది.

''రంగీ!'' రాజయ్య విసుగ్గా చూసాడు. ''గీ రిచ్చా నీ అంజనేయ సామిగోరు నాకేం పూర్కనే ఇయ్యలేదే. అట్టా ఉత్త పుణ్ణాని కిచ్చినట్టయితే నువ్ జెప్పినట్టుగానే జేసెటోణ్ని. నేను కట్టపడ్డాను. సంపాయించినాను, గా పైసల్తోనే గీ రిచ్చా కొన్నాను. ఇంగ నడ్మైన గా దేవుడికి కొబ్బరికాయ గొట్టడెందుకట. .?''

''మావా! నా మాటిను మావా!'' బతిమి లాడింది రంగి.

''నీ యక్క! ఏందే నీ మాటినేది. . . నోర్మూసు కొని పండుకోక ఎధవ నీతులు జెప్తవ్...!''

కోపంతో కేకలేసి, రంగి నోరు మూయించి బయటకు వెళ్ళి పోయాడు రాజయ్య.

రిక్షా ఎక్కి టంగ్...టంగ్‌న బెల్లు వాయిస్తూ హుషారుగా వూళ్ళోకి బయలు దేరాడు.

* * * *

''తాతా! నాకుపురాత గుంజుకున్నది. మనం పోదాం పా తాతా!'' తన చెయ్యి పట్టి లాగుతూ అంటున్న మనవరాలి మాటలకు ఈ లోకంలో కొచ్చాడు రాజయ్య.

''ఏంది బిడ్డా!'' అన్నాడు కొంచెం అయోమ యంగా.

''వానెలిసింది తాతా! వూర్లెకు పోదాం పా... అవ్వ ఎప్పుడో పోయింది కూలికి''

రాజయ్య గోడను ఆసరాగా చేసుకుని మెల్లగా లేచాడు. గోడకు ఆనించిన చంక కర్రలను జాగ్రత్తగా అందించింది మనవరాలు.

కర్రల సాయంతో చిన్నగా కుంటుతూ బయలు దేరాడు రాజయ్య వూళ్ళోకి. చుక్కి ముందునడుస్తూ ఏవో మాటలు జెబుతూంది. రాజయ్య అన్య మనస్కంగానే వూ కొడుతూ నడుస్తున్నాడు.

దాదాపు గంట తర్వాత పట్టణం మధ్యలో వున్న బస్టాండు ముందుకు తీసుకొచ్చింది చుక్కి తాతను.


అక్కడే గేటు ముందు వో పక్కగా తాతను కూర్చో బెట్టి, ''ఇగ నేను పోతన్న తాతా! గిప్పటికే శాన పొద్దువోయింది'' అంటూ రైల్వే స్టేషన్ కేసి బయలు బయలు దేరింది చుక్కి.

రైల్వే స్టేషన్ వద్ద... సినిమా థియేటర్ల దగ్గరా. . . పాటలు పాడి చిల్లర డబ్బులు పోగు జేసుకొస్తుంది చుక్కి.

మనవరాలు కనుమరుగయ్యేంతవరకూ రాజయ్య అటే చూశాడు.

ఆ తర్వాత—

అతని గతం తాలూకు ఆలోచనలు తిరిగి రాజయ్యను నేటి వాస్తవానికి దూరం చేశాయి.




తన కొత్త రిక్షా ఎక్కి ఆ రోజంతా ఉత్సాహంగా సవారీలు తోలాడు రాజయ్య. సాయంత్రం ఆరు గంటలప్పుడు మ్యాట్నీ వదిలే సమయానికి బేరం కోసం జోరుగా థియేటర్‌కేసి వెళుతున్నాడు.

రిక్షాలో అప్పుడెవ్వరూ లేరు.

వో వీధి మలుపు తిరిగే సమయంలో హటాత్తుగా వో కారు అతనికి అతి సమీపంలో ఎదురొచ్చింది.

తప్పుకునే ప్రయత్నంలో రాజయ్య కంగారుగా రిక్షాను వో పక్కగా కోశాడు. వింటి నుంచి వెలువడ్డ బాణంలా దూసుకుపోయి, పేవ్‌మెంట్ పక్కనున్న మరో కారుకి గుద్దుకుంది రిక్షా.

అంతే! ఆ తర్వాతేమైందో తెలియదు రాజయ్యకు.

అతను మళ్ళీ కళ్ళు తెరిచే సరికి హాస్పిటల్లో బెడ్ మీదున్నాడు. మంచం దగ్గిర కొడుకూ, కోడలూ నిలబడి తనకేసి ఆదుర్దాగా చూస్తున్నారు. వారి కళ్ళల్లోండి నీరు కారుతూంది.

''ఏంటుకర్రా ఏడుస్తరు... నాకేమైందంట!... బాగానే ఉన్న గద. .! పూర్కోండెహె'' అని తనే సముదాయించాడు వార్ని.

వాళ్ళు ఏడుపు మానలేదు. వారిలో దుఃఖం ఇంకా ఎక్కువైంది. దీనంగా ఏడుస్తున్న వాళ్ళ దృష్టి తన కాళ్ళ వేపుంది. తను కూడా చూపుల్ని అటు మళ్ళించి కెవ్వున అరిచాడు రాజయ్య.

మరో క్షణంలో తను పడుకున్న మంచం చుట్టూరా మనుషులు. . అన్ని గిరగిర తిరుగు తున్నట్లనిపించింది.

ఏక్సిడెంట్‌లో రాజయ్య కాలు పోయింది. రాజయ్యకి కాలు పోవట మంటే మామూలు విషయం కాదు.

అతని దృష్టిలో అది మృత్యువు కన్నా ఘోరం. అతని బతుకుదెరువు పూర్తిగా బుగ్గిపాలైంది.

రాజయ్య మనసులో చటుక్కున కొత్తరిక్షా మెదిలింది.

''రే బాలిగా! రిచ్చా. .నా కొత్త రిచ్చా ఏదిరా. .?'' అన్నాడు ఆదుర్దాగా.

బాలయ్య సమాధానం చెప్పలేక పోయాడు. కొద్దిసేపు పోయాక లచ్చిమి ఇచ్చింది జవాబు.

''రిచ్చాకేం గాలేదు మామా! కొంచెం ఖరాబైంది. గంతనే. .నువేం దిగుల పడకు.''

రాజయ్య కొద్దిగా వూరట చెందాడు. కాని అతని మనసు ఇక ముందు రిక్షా తొక్కలేని తన అవిటి తనాన్ని తల్చుకుని దుఃఖంతో సుడులు తిరుగుతూనే ఉంది.

ఆ రోజు పొద్దున పెళ్ళాం రంగితో జరిగిన సంభాషణ గుర్తుకొచ్చిందతనికి—

మహొద్దనే! తను పొరపాటే చేసిండు. రంగి జెప్పినట్టుగా దేవునికి కొబ్బరికాయగిన కొట్టి. . . అంజనేయులుసామి గుడిముట్టూ రిచ్చాని పదచ్చణ జేయిస్తేనే మంచిగుండె. గట్ల జెయ్యలేదు. గనుకనే దేవునికోపమొచ్చిండేమో. .!

గంతనే గాకుండ. . . తను పేటలుండెటోళ్ళ కండ్లన్నీ తన కొత్త రిచ్చా మీదనే ఉండే! గా చూపులు మంచివి గావేమో! గన్నీ దిష్టి చూపులేమో. గందుకనే తనకు గింత గతి పట్టిందేమో. ..


సాయిబ్బ దగ్గర తాయితు దెచ్చి రిచ్చాకు గట్టుల్సింది! గంతే. .గంతే! గియన్నీ జెయ్యనందుకే తనకు గిట్లయ్యింది.

అసలు పొద్దటి పూట. .తను రిచ్చాను బయటికి దీసిన ఏళ గూడా మంచిది గాదేమో. .!

''ఛష్. .ఎధవ జెనమ. .!'' దీర్ఘంగా నిట్టూర్పు విడిచాడు రాజయ్య.

ఆలోచనలన్నీ పారద్రోలి తలయెత్తి చూశాడు. తన ముందు నుంచే నడుచుకుంటూ జనం బస్ స్టేషన్‌లోకి పోతున్నరు.

''అయ్యా! కుంటి ముండాకొడుకును. ఒక్క ఐదు పైసలు ధర్మం ఇప్పించండి కాల్మొక్త!




"అయ్యా... బాంచెను..." గొంతెత్తి దీనంగా అరిచాడు.

పట్టించుకోకుండానే లోపలకు పోయారు వాళ్ళు. రాజయ్య తనలో తాను గొణుక్కున్నాడు.

ఎంత ఖర్మ పట్టింది తనకు..? తను రిక్షా తొక్కుతూ, కొడుకు కోడలు కూలికి పోతున్నప్పుడు ఎంత మంచిగుండె తన కొంప..?

బాలిగాడు..!! వాడెప్పటోలె కూలికి బయ్యుంటే కాని...? ఎందుకు జేసిండు దేవుడిట్ల! తన కొంపను పూర్తిగా సక్కోట ముంచిండెందుకు?

ఆ దినం రాజయ్యకు బాగా జ్ఞాపకం ఉంది—

అప్పటికి రాజయ్య హాస్పిటల్ నుండి డిశ్చార్జి అయి ఇంటికొచ్చాడు. అతను అవిటివా డయ్యాడు. కర్ర సాయంతో ఆయాసపడ్తూ తప్ప నడవలేడు.

కుటుంబ భారం యావత్తూ బాలయ్య మీద పడింది.

రాజయ్య కొనుక్కున్న కొత్త రిక్షా మూలకే మూలబడింది. అదలా మూలకే ఉండడం ఇష్టం లేక ఓ రోజు కొడుకుతో అన్నాడు—

"నా రిక్షా పూర్తిగానే మూలబడుండెందుకు.... అరావైన వాడికి మంచిగ జేయించి, నువ్ నడిపియ్యరాదురా బాలిగా!"

అయ్య మాటలు బాలయ్య కంతగా ఇష్టమన్పించలేదు.

"గిప్పుడేముంది దంట— నేను ఫెక్టరీలనే ఉన్న గద. మళ్ళీ గీ కొత్తంగ రిక్షా దొక్కుడేంది? దాన్ని అయినకాడికమ్మిపారేత్తే సరి" అన్నాడు.

తానంతగా కష్టించి, సొమ్ము కూడబెట్టి కొనుక్కున్న రిక్షాను కొడుకలా తేలిగ్గా అమ్మడం అనేసరికి, రాజయ్యకి చాలా బాధ కల్గింది.

నా రిక్షా మీద ఎంత ప్రేమ తనకు.. దాని కోసరం ఎంత కష్టపడ్డడు! ఎండనక, వాననక.. ఎన్ని తిప్పలు పడ్డడు..

గింత జేసినా తా రిక్షాని ఒక్క దినమున్న సరింగ నడపకనే పాయె! కొడుకు గిట్లనవట్టె. ఏం జెయ్యాలే..??

ఒరే బాలిగా! నా మాట ఇనిపిచ్చుకోరా! పొద్దుగాల మొదలు పెట్టి పొద్దుగూకేదాక ఫెక్టరీల పనిజేస్తే ఏ మొత్తంది రా నీకు.. రిక్షా సొంతమైనప్పుడ తొక్కితే, గా పనిల సగం జేసినా.. రిక్షా మీద అంత కెత్రగనే పైసల కండ్ల జూస్తం. నా మాట కాదనకురా!" అన్నాడు నచ్చజెప్తున్న ధోరణిలో.

రాజయ్య ఆ దినమంతా కొడుక్కి హితబోధ చేస్తానే ఉన్నాడు. ఒక్క తానే కాకుండా పెళ్ళాం రంగితోనూ, కోడలు లచ్చిమితోనూ చెప్పించాడు.

చివరికి బాలయ్య ఒప్పుకోక తప్పలేదు. ఫ్యాక్టరీకి పనికి వెళ్ళటం మానుకున్నడు. రిక్షా బాగు చేయించాడు.

బాలయ్య ఆనాడు మొదటిసారి కొత్త రిక్షాతో బయల్దేరేటప్పుడు—

రాజయ్య మునుపటిలా ఉండలేక పోయాడు. గతంలో రంగి తనకి ఉపదేశం చేసిన మాటల్ని కొడుక్కి చెప్పాడు.

రిక్షాను బాగా అలంకరింపజేశాడు. హాండిల్ చుట్టూ పూలదండలు చుట్టాడు అందంగా.

ఆంజనేయస్వామి గుడి చుట్టూ బాలయ్యతోనూ రిక్షాను ప్రదక్షిణం చేయించాడు. కొబ్బరికాయ కొట్టించాడు. సాయిబుతో మాట్లాడి రిక్షాని దిష్టి తీయించాడు. తాయెత్తు కట్టించాడు.

ఏ రచయితా తను రాసిన వాటిని చూచి సిగ్గుపడడు — అవి ఎంత చెత్తగా ఉన్నా సరే.

— థాకరే

జీవితంలో సాధించవలసినవి మనకై ఏర్పరచుకొనే క్రమశిక్షణ, ఇతరులకు ఉపయోగించే లక్షణం.

— బ్రయన్ ఎడ్వర్డ్స్

ఇవన్నీ జరిగాక రాజయ్య మనస్సు శాంతి పడింది. మంచంలో ఉన్న రంగి కూడా చాలా సంతోషించింది.

బాలయ్యకు ఈ తంతు మీద నమ్మకం లేక పోయినా ... పెద్దవాళ్ళ నమ్మకాలకు తలవంచాడు.

అంతకుముందు క్రితంలో ... తండ్రి, తల్లి చెప్పిన సలహాను పాటించకుండా ... ఈ తంతు జరిపించక వెళ్ళినందుకే అలా ప్రమాదం తెచ్చుకున్నాడనీ, కాలు విరగొట్టుకున్నాడనీ... అందరూ అంటుంటే ... ఎవరికి తండ్రి కూడా అనటంతో, బాలయ్యకు నమ్మక తప్పలేదు.

రెండ్రోజులు గడిచాయి —

ఆ రెండ్రోజుల్లో బాలయ్య కొత్త రిక్షా మీద బాగానే సంపాదించాడు. ఇంటిల్లిపాదీ సంతోషించారు.

కాని, వారి సంతోషం ఎక్కువకాలం నిలవలేదు.

మూడో రోజు సాయంత్రానికి దురదృష్టం సిటీ బస్ రూపంలో ... బాలయ్య రిక్షా మీదికి దూకింది.

ఫలితం ... ఘోరం!

ఈసారి కొత్త రిక్షా గుర్తు పట్టడానికి వీల్లేనంతగా నుగ్గునుగ్గయింది.

బాలయ్య అక్కడికక్కడే మరణించాడు.

ఈ వార్త రాజయ్య కుటుంబాన్ని చేరింది. తగిలిన షాక్‌కి తట్టుకోలేక రంగి మంచంలోనే కళ్ళు మూసింది.

ఒకే సమయంలో ... రెండు శవాలు స్మశానానికి కదులుతుంటే ... రాజయ్య హృదయం ఎడారిలా శూన్యంతో నిండిపోయింది.

రెండోసారి కూడా దేవుడు తనకెందుకంత అన్యాయం చేశాడో అర్థం కాలేదు రాజయ్యకి.

అసహాయంగా రోదించాడు రాజయ్య. అతనెంత రోదించినా ... ఎంత ప్రార్థించినా ... తన కొడుకును రక్షించడానికిగానీ, తన కుటుంబభారం మోయడానికి గానీ ... ఏ దేవుడూ రాలేదు.

దీనికంతటికీ కారణంగా చెప్పబడే కొత్త రిక్షా మాత్రం చెదురుకు పిప్పిలా పడిఉంది.

దిష్టి తొలగకుండా ... సాయిబు కట్టిన తాయెత్తు ఇప్పటికీ దానికి ఉంది.

* * * *

ఆలోచనల్లోంచి జారిపడి సుదీర్ఘంగా నిట్టూర్చాడు రాజయ్య. కంట్లోంచి అవిరామంగా కారిపోతున్న కన్నీళ్ళని తుడుచుకున్నాడు.

తన ముందున్న సత్తుగిన్నె వైపు చూశాడు. రెండు మూడు చిల్లర డబ్బులు కన్పించాయందులో.

రాజయ్య నిర్లిప్తంగా ఆకాశం కేసి చూశాడు. పేదవాడి బతుకు మీదికి కష్టాలు కమ్ముకొచ్చినట్టు.. మళ్ళా ఆకాశంలో మేఘాలు గుమిగూడుతున్నాయి.

చిటుక్కున శబ్దం చేస్తూ ఒకటి రెండు చినుకులు పడ్డాయి రాజయ్య మీద.

"ఎదవ... ఎదవర్షం!" తిట్టుగా తిట్టుకుంటూ ముడుచుకుపోయి, మనవరాలికోసం ఎదురు చూడసాగాడు.

★